

- శ్రీపతి అన్నపూర్ణ భవాని

అదృష్టానికి నోచుకోని దౌర్భాగ్యురాలిని. వాడిని కన్నతల్లి కంటే మిన్నగా ప్రేమతో పెంచి పెద్ద చేసిన నీకు నా కృతజ్ఞతలు ఎలా చెప్పాలో తెలియడం లేదు. కాని ఒక్క మాట, శాంతా! ఈ పరిస్థితిలో నేను నిన్ను ఎంత శ్రద్ధగా ట్రీట్ చేసినా ఎవరూ నమ్మరు. ముఖ్యంగా వారూ, నా బాబూకూడా నమ్మరు. అది నేను భరించలేను. అందుకని నిన్ను ఇంకో పెద్ద లేడీ డాక్టరుకి చూపిస్తాను. సరేనా?'' అంది సుశీల.

''వద్దు, డాక్టర్! నా కింకే డాక్టరూ వద్దు. మీ చేతి చలవ గురించి పది మంది చుట్టు పక్కల చెప్పగా వినే మీ దగ్గరకు వచ్చాను. మీ హృదయం నాకు మీ కళ్ళలోనే కనిపిస్తోంది. మీ సురేష్‌ని పెంచి పెద్ద చేసిన నాకు మీరు ద్రోహం చెయ్యరు; చెయ్యలేరు. మీ ప్రాణా లొడ్డైనా మీరు నన్ను కాపాడతారన్నంత పరిపూర్ణ విశ్వాసం నాకు మీ మీద ఉంది. వారిని, బాబుని నేను చెప్పి ఒప్పిస్తాను. ఇప్పటి వరకు ఏవో కోరికలతో బాధపడ్డాను కాని, ఇప్పుడు నేను చనిపోయినా బాధ లేదనిపిస్తోంది. ఎందుకంటే, నాకు పుట్టబోయే బిడ్డ తల్లి లేని బిడ్డ కాదు. మీ సురేష్‌ని, పుట్టబోయే బిడ్డనికూడా నిశ్చింతగా మీ చేతుల్లో పెట్టి కళ్ళు మూస్తాను. తెలిసో, తెలియకో నేను మీకు చేసిన ద్రోహానికి ఇదే పరిష్కారం. నా కన్నబిడ్డని మురిపెంగా పెంచాలనే నా కోరిక తీరక పోయినా బాధ లేదు. మీ సురేష్‌ని నే నెలా ప్రేమతో పెంచానో, అంతకంటే ఎక్కువ ప్రేమతో పెంచి పెద్ద చేస్తారనే నమ్మకం నా కుంది. భగవంతుడు మనం కోరుకున్నట్లు ఏదీ జరగనివ్వడు. అతని చేతుల్లోని కీలుబొమ్మలం మనం. భగవంతుడు నా కిచ్చిన ఆయుష్షను మీరు హెచ్చించనూ లేరు, తగ్గించనూ లేరు. ఏది ఎలా జరగాలని ఆ దేవుడు వ్రాసి పెట్టాడో అలాగే జరగ నివ్వండి. కాని, నాకు మీరే ట్రీట్ చేయాలి. అయినా, డాక్టర్, మీ స్థానం ఆక్రమించిన నన్ను చూస్తే మీకు కోపం,ద్వేషం— ఏమీ కలగడం లేదా? ఇంత ఆప్యాయంగా ఎలా మాట్లాడగలుగుతున్నారు? మీ ముఖం ఎంత నిర్మలంగా ఉంది! మీ కళ్ళు ఎంతో ఆప్యాయతతో నవ్వుతూ అభిమానంతో పలకరిస్తున్నాయి. ఈ క్లిష్ట సమయంలో మీ దగ్గరకు రావడం నా అదృష్టం, డాక్టర్. అసలు మీ లాంటి మంచి వ్యక్తిని వారు ఎలా విడిచి పెట్టారో నాకు ఆశ్చర్యంగా ఉంది'' అంది శాంత, సుశీల రెండు చేతులు పట్టుకుని.

''నీ మీదే కాదు, నన్ను విడిచి పెట్టిన వారి మీదే నాకు కోపం లేదు. నీవు తెలిసీ నాకు ద్రోహం చేయలేదుగా? నీ మీదెందుకు నాకు ఈర్ష్యా ద్వేషాలు? నా దురదృష్టానికి నేను నిత్యం కుమిలి పోతున్నాను, అంతే. నీవు అంతగా పట్టు బడితే నేనే నీకు ట్రీట్ చేస్తాను. ఇంకా పెద్ద స్పెషలిస్టులతో సంప్రదించి మరీ జాగ్రత్తగా ట్రీట్ చేస్తాను. నా శాయశక్తులా నిన్ను బ్రతికించడానికి ప్రయత్నిస్తాను. కాని, నువ్వు చాలా నిర్లక్ష్యం చేశావు నీ ఆరోగ్యం. నీవు నన్ను నమ్మినా నీకేదైనా జరిగితే వారు నన్ను నమ్మలేరు. న న్నీ జన్మలో క్షమించరుకూడా. అందుకని నా మాట విను. నిన్ను ఇంకో పెద్ద లేడీ డాక్టరుకి చూపిస్తాను. కాదనకు, శాంతా'' అంది బతిమాలుతూ బాధగా సుశీల.

''వద్దు, డాక్టర్! నాకు మీరే ట్రీట్ చేయాలి. వారుకూడా నమ్ముతారు మిమ్మల్ని. నేను నచ్చ చెపుతానుగా? తెలియక చేసిన ద్రోహానికి మిమ్మల్ని తలుచుకుని వారు ఎంతో బాధ పడుతున్నారు కూడాను. ఈ సాయంత్రానికి వారుకూడా వస్తారు. తప్పక అనుమతిస్తారు. మీరు కాదనకండి. మీ సురేష్‌ని పెంచిన అమ్మకి మీరు ద్రోహం చేయరని వారికికూడా మిమ్మల్ని చూస్తే నమ్మకం తప్పక కలుగుతుంది. నా సంతృప్తి కోసం, నా సంతోషం కోసం మీరు ఒప్పుకోండి, డాక్టర్'' అంది శాంత బ్రతిమాలుతూ.

''సరే, శాంతా! నీ ఇష్ట ప్రకారమే నేను ట్రీట్ చేస్తాను. కాని, ఇంకా డాక్టర్ అని పిలవకు. నీ స్వంత అక్కగా భావించి అక్కా అని పిలువు మరి. నా విజ్ఞానాన్నంతా వినియోగించి, ఇంకా పెద్ద పెద్ద వాళ్ళని సంప్రదించి మరీ నిన్ను నాకు దక్కించుకుంటాను. సరేనా?'' అని నర్సు వైపు తిరిగి ఆశ్చర్యంతో తమ కేసి చూస్తున్న ఆమెతో ''సిస్టర్, మా ఈ మాటలవలన మా బాంధవ్యం మీకు అర్థమై ఉంటుందనుకుంటాను. ఆమెను స్పెషల్ రూములో వేయండి'' అంది సుశీల.

''అలాగే, డాక్టర్! రండమ్మా, శాంతా'' అంది నర్సు.

''వెళతానక్కా!'' అని సుశీలకి నమస్కరించి సెలవు తీసుకుంది శాంత.

నిశ్శబ్దంగా, నిస్తేజంగా కొన్ని క్షణాలు గడిచి పోయాక సురేష్ గుర్తుకు వచ్చాడు సుశీలకి. 'బాబుని కళ్ళారా చూడాలి. తనివితీరా దగ్గరికి తీసుకుని నేనేరా బాబూ, మీ అమ్మనని చెప్పాలి. వాడు అప్పుడు నన్ను ఎంతో ప్రేమతో ''అమ్మా!'' అని పిలుస్తాడు' అని సంతోషంతో మురిసిపోతూ గబగబ రూమ్ బయటకు వచ్చింది సుశీల. కాని, సురేష్ అక్కడ కనిపించలేదు. 'మా మాటలు వినే బాబు దూరంగా వెళ్ళి పోయాడా?' అనే ఆలోచనతో మళ్ళీ రూమ్‌లోకి వచ్చి తన కుర్చీలో కూర్చుంది సుశీల. అనేక సందేహాలు ఆమెని ఉక్కిరి బిక్కిరి చేయసాగాయి.

ఉదయంనుండి ఏదోఅవ్యక్తమైన బాధ ఆమె హృదయాన్ని సన్నగా బాధిస్తోంది. అనుకోకుండా, అనాలోచితంగా ఆమె 'ప్రి-ఎక్లాంప్సియా' గురించి చదువుతూ ఉండగా, దానితోనే శాంత రావడం, ఆమె తన సవతి కావడం అంతా కథలో లాగా, కలలో లాగా విచిత్రంగా అనిపించింది సుశీలకి. యాదృచ్ఛికంగా ఎదురైన ఈ విచిత్ర సంఘటన ఆమె జీవితాన్ని ఏ విధంగా మారుస్తుందో ఆమెకి అర్థం కాని సమస్య అయింది. 'సురేష్ తనని జ్ఞానం వచ్చాక చూడ లేదు. ఏడాది బాబుగా ఉన్నప్పుడే దూరం అయాడు. ఇప్పుడు ఇరవయ్యేళ్ళ యువకుడుగా తనని ఒక్కసారిగా తల్లిగా అంగీకరించి తనని 'అమ్మా' అని పిలుస్తాడా? సురేష్ దృష్టిలో ఇప్పటివరకు శాంతే కన్నతల్లి. ఇప్పుడు శాంతకి ఏమైనా అయితే, కన్నతల్లినైనా నన్ను అర్థం చేసుకుని క్షమిస్తాడా? అపార్థం చేసుకొని దూరమౌతాడా? ఇప్పుడు శాంతని నే నెలాగైనా నా ప్రాణాలు ధారపోసినా బతికించాలి. లేకపోతే నేను జీవన్మృతురాలినే అవుతాను. వారు, బాబు సురేష్ కూడా నన్ను క్షమించరు. ఎందుకంటే, వారిద్దరికీ శాంత నా కన్నా ప్రియతమ వ్యక్తి. పిల్లేదు. శాంత చావడానికి పిల్లేదు. ఇప్పుడే డాక్టర్ కృష్ణవేణి, డాక్టర్ కామేశ్వరమ్మగార్లకి, ఇంకా

# నా మాట

## శారదా అశోకవర్ధన్

ఎవ రన్నారో తెలీదు ఆడదంటే అబలని
ఎందు కన్నారో తెలీదు ఆమె ఒక అందమైన బొమ్మని
న న్నడిగితే అంటాను ఆమె శక్తికి ప్రతీక అని
సామర్థ్యంలో సబల అని
దుష్ట శిక్షణకి దుర్గ కాదా సాక్ష్యం?
మహిషాసురుని మర్దించిన మహిళ కాదా ఆమె! !
సాహసానికి ప్రతిరూపం కాదా సత్యభామ?
నరకాసురుని సంహరించిన సబల కాదా ఆమె !!
అంతెందుకు? అసలు ఇందిర ఎవరు?
భారతావనిలో పుట్టిన కలియుగ కాళి అంటే కాదా కరెక్టు?
నల్లడబ్బు నరకాసురుల్ని చెల్లకుండ చేసింది
లంచగొండి మహిషాసురుల్ని బాగా మర్దన చేసింది.
భోగలాలస జరాసంధుల సుఖాలకు సంకెళ్ళు వేసింది
బద్ధకించే బడాచోరులను, బడుద్ధాయిలను
పనికి పంగనామాలు పెట్టే పెద్ద మనుష్యులను
ఒక్క ఊపుతో ఊది పారేసింది, ఉద్యోగాలకి
ఉద్వాసన పలికించింది
నీతికి నివాళు లందించింది
జాతిని పటిష్టం చేసింది
నిరాశ నిండిన గుండెలలో
నవ జ్యోతి వెలిగిస్తోంది
ఇప్పుడు చెప్పండి ఆడదంటే అబలా?
కడుపు చించుకుపోతూన్నా చలించక
కనబోయే పాపకోసం ఓరిమితో చిరునవ్వు నవ్వే
కోమలిని అబల అంటే సబబుగా ఉంటుందా?
సరిగ్గా ఆలోచించి సబలగా గౌరవించండి
నా మాట మన్నించండి! ★

అందరికీ శాంత పరిస్థితి వివరించి చూపి వలహా తీసుకుని ట్రీట్ చేస్తాను' అని దృఢ నిశ్చయంతో లేచింది.

ఇంతలో 'అమ్మా!' అనే పిలుపు విని త్రుళ్ళిపడి చూసింది సుశీల. దగ్గరకు రావడానికి సంకోచిస్తూ దూరంగా నిలబడి తన వేపే చూస్తున్న సురేష్ కనిపించాడు. అన్నీ శాంత చెప్పి పంపినట్లుంది. 'బాబూ!' అని ఒక్క అంగలో దగ్గరకు వెళ్ళి సురేష్‌ని దగ్గరకు తీసుకుంది సుశీల. అంతులేని ఆనందంతో ఆమె హృదయం సతమత మౌతూంది. కళ్ళ వెంట ఆనందబాష్పాలు జలపాతాల్లా జలజలా రాలుతున్నాయి. పెదవులు వినీ వినిపించనట్లు, ఏవేవో అర్థం అయీ అవనట్లు అతనితో మాట్లాడుతున్నాయి. కాని, ఆనందంతో ఆ మాటలు ఆమె కంఠం దాటి పైకి రావడం లేదు. చిన్న పిల్లాడిని లాలించినట్లు జుత్తు సవరిస్తూ, పట్టరాని ఆనందంతో సురేష్ ఫాలం మీద ప్రేమగా ముద్దు పెట్టుకుంది సుశీల.

సురేష్‌కూడా అంతులేని ఆనందంతో, తల్లి లాలనకి సిగ్గు పడుతూ ఆమె హృదయంలో ముఖం దాచుకుంటూ, "అమ్మా! ఇన్నాళ్ళు నన్ను చూడకుండా ఎలా ఉండగలిగావమ్మా?" అని ప్రశ్నించాడు ఆశ్చర్యంగా.



**సురేష్** ప్రశ్నతో తన ఆనందాన్ని [illegible]యించుకుంటూ సుశీల ''బాబూ! నా బాబూ! నీ కెలా చెప్పనురా నా బాధ? నిన్ను తలవని క్షణం లేదు. కనిపించే ప్రతి పసిపాపలో నిన్ను వెదుక్కొనేది నా హృదయం. నీ జాడ తెలుసుకోవాలని ఎన్నో ప్రయత్నాలు చేసి చేసి నిరాశతో మిగిలిపోయాను నేను. ఇప్పటికైనా నా కంట పడ్డావు—అదే పది వేలు నాకు. ఇప్పుడైనా నువ్వు నన్ను తల్లిగా అంగీకరించి 'అమ్మా!' అని నోరారా పిలుస్తావో లేదో అని ఎంతగానో తల్లడిల్లిపోయాను ఈ కొద్ది క్షణాలు! నిన్ను పెంచి పెద్ద చేసే అదృష్టానికి నోచుకోని దురదృష్టవంతురాలను నేను. ఆ అదృష్టం శాంతకి దక్కింది. బాబూ! నువ్వు శాంతని మాత్రం 'పిన్నీ' అని పిలిచి ఆమె హృదయానికి బాధ కలిగించకు. నీ వలా పిలిస్తే ఆమె భరించలేదు. ఆమెనికూడా 'అమ్మా' అనే పిలవాలి నువ్వు. తెలిసిందా? సాధారణంగా సవతి తల్లి అంటే రాక్షసి అంటారు. కాని, ఆమె మాత్రం నీ విషయంలో దేవత. నరకప్రాయం కావలసిన నీ జీవితాన్ని తన ప్రేమతో, అనురాగంతో నీకు కన్నతల్లి వేరే ఉందనికూడా తెలియకుండా నా కంటె మిన్నగా పెంచి పెద్ద చేసి, తీర్చి దిద్దిందంటే అది శాంతలోని ప్రేమకి, సహృదయానికి గుర్తు. ఆమే నా కంటె ఎక్కువ నీకు. ఆమెని బాధించకు సుమా. ఆ ప్రేమమూర్తిని నీవు 'అమ్మా' అనే పిలవాలి. తెలిసిందా?'' అంది సుశీల.

''ఎంత మాట అన్నావమ్మా! నా కివన్నీ తెలియవా! ఆమె ఎన్నడూ నన్ను కనీసం విసుక్కొనైనా ఎరగని ప్రేమమూర్తి. మీ ఇద్దరూ నాకు అమ్మలే. నిన్ను మాత్రం 'అమ్మా' అని పిలవనని ఎందు కనుకున్నావు! ఆ నాడు కృష్ణుడికిలాగే నాకూ ఈ నాడు ఇద్దరు అమ్మలు. నిజం చెప్పాలంటే ఆ నాడు కృష్ణుడికి యశోద ఎంత ప్రియమైన అమ్మ. ఈ నాడు నాకు ఆ అమ్మ అంతే. కాని, నాకు ఇప్పుడు ఆమె పరిస్థితి చూస్తే భయంగా ఉంది. ఆమె ఆరోగ్యం బాగు చేసే బాధ్యత నీదేనమ్మా!'' అన్నాడు సురేష్.

ఒక వైపు కన్నతల్లి కనిపించిన ఆనందంతో, ఒక వైపు పెంచిన తల్లి అనారోగ్య పరిస్థితికి విషాదంతో అయోమయంగా చూస్తున్న సురేష్‌ని చూస్తే జాలి వేసింది సుశీలకి. ''బాబూ! నీవు అలా బాధపడకు. శాంత చూస్తే మరి బాధపడుతుంది. ఆమెకి నీవు ధైర్యం చెప్పాలి. తెలుసా? నీవు నన్ను నమ్మితే చాలు. ఆమెని నా ప్రాణాలైనా ధారపోసి బ్రతికించడానికి ప్రయత్నిస్తాను. కాని, నిజం ముందే చెపుతున్నాను. నిన్ను మోసగించడం నా కిష్టం లేదు. ఈమె పరిస్థితి ఏమీ బాగాలేదు. రాక రాక మొదటి సారి వచ్చిన కాన్పు కదా? వైద్య పరీక్ష చేయించకుండా, అందులోనూ ఆమె అనారోగ్యంగా ఉన్నాకూడా ఎందుకు నిర్లక్ష్యం చేశారు మీ నాన్నగారూ, నువ్వూ? అయినా ఫరవాలేదులే. నేను అన్నీ చూసుకుంటాను. పెద్ద పెద్ద డాక్టర్లకి చూపిస్తాను. ఎంత ఖర్చయినా సరే, నా ప్రాణాలు ధారపోసైనా ఆమెని బ్రతికించడానికి ప్రయత్నిస్తాను. ఆపైన ఆ భగవంతుని దయ'' అంది సురేష్‌కి శాంత పరిస్థితి వివరిస్తూ.

''అలాగేనమ్మా! నేను ధైర్యంగా ఉంటాను. నాకు నీ మీద నమ్మకముంది. నువ్వే శ్రద్ధగా ట్రీట్ చేయి. ఆపైన భగవంతుని దయ, మన ప్రాప్తం'' అన్నాడు సురేష్.

ఆ రోజు నుండి సుశీల ఎందరో ప్రఖ్యాత సైకాలజిస్టులను కన్సల్ట్ చేసింది. ప్రి-ఎక్లాంప్సియా, ఎక్లాంప్సియా మీద ఎన్నో పుస్తకాలను చదివింది. శాంతని చాలా జాగ్రత్తగా ట్రీట్ చేస్తూంది. కాని, ఆమె పరిస్థితి మాత్రం నిరాశాజనకంగానే ఉంది. కాంతారావు చూస్తే ఊళ్ళోకి ఇంకా రాలేదు.

ఒక రోజు శాంత ''అక్కా! నిన్ను నేను చాలా శ్రమ పెడుతున్నాను కదూ?'' అంది.

''లేదమ్మా, శాంతా! అలా ఎప్పుడూ అనుకోకు. నా బాబుని పువ్వుల్లో పెట్టి పెంచి పెద్ద చేసిన నీ ఋణం నేను నీ కెంత చేసినా, ఎన్ని జన్మ లెత్తినా తీర్చుకోలేనిది'' అంది సుశీల.

''ఏ జన్మలోనో ఎందుకు? ఈ జన్మలోనే నాకు పుట్టబోయే బిడ్డని పెంచి పెద్ద చేసి తీర్చుకుందువు గానిలే'' అంది శాంత నవ్వుతూ.

''అలా అనకు, శాంతా! నేను భరించలేను, నీవు తప్పక బ్రతుకుతావు. కనీసం నా కోసం అయినా నీవు బ్రతికి తీరాలి. నీవు లేకపోతే వారు ఈ జన్మలో మరి నన్ను క్షమించరు. వారు నన్ను తప్పక అపార్థం చేసుకుంటారు'' అంది సుశీల దీనంగా.

''అక్కా! అసలు వారు నిన్ను ఎందుకు వదిలేశారో చెప్పవా? వారినికూడా అత్తగారూ, మామగారూ నీవు చనిపోయా



# కుమారి ఊర్మిళ రంగ ప్రవేశం

ప్రాచీనమూ, శాస్త్రబద్ధమూ అయిన నాట్యం భరత నాట్యం. దీనిని దేశం నలుమూలలా భక్తిభావంతో అభ్యసించి తద్వారా కళోపాసన చేయడంతోబాటు భక్తినీ, ముక్తినీ సాధించడం దీనిలోని ఆధ్యాత్మిక పరమ రహస్యం.

భరత నాట్యంలో అద్వితీయ స్థానం సంపాదించి పద్మశ్రీ బిరుదాన్ని పొందిన శ్రీ కె. ఎన్. దండాయుధపాణి ఎంత మందికో నాట్య విద్యను నేర్పి కళకు నాట్య కళా చక్రవర్తిగా పేరు పొందారు. ఈయన వద్ద భరతనాట్యం అభ్యసించిన కుమారి బి. వి. ఎ. ఊర్మిళ ఇటీవల భరత నాట్య అరంగేట్రం ఇచ్చి పెద్దల ఆశీస్సులు, కళాప్రియుల అభినందనలు అందుకుంది.

ఈ కార్యక్రమం మద్రాసులోని మ్యూజిక్ అకడెమీ హాలులో జరిగింది.

భారత ప్రభుత్వ రక్షణ, ఉత్పత్తుల శాఖ స్టేట్ మంత్రి శ్రీ విఠల్ గాడ్గిల్ ప్రధాన అతిథిగా పాల్గొన్నారు. మద్రాసు హైకోర్టు న్యాయమూర్తి శ్రీ టి. రామప్రసాదరావు అధ్యక్షత వహించారు.

కుమారి ఊర్మిళ డాక్టర్ బి. నరసింహులు కుమార్తె. ప్రసిద్ధ వైద్యులు డాక్టర్ బి. నమ్మాళ్వార్ మనుమరాలు.

కార్యక్రమం వినాయక స్తుతితో ప్రారంభం అయింది. రంగ పూజ, జతిస్వరం, వర్ణం, దశావతారం, అష్టపది, తిల్లానా సాంప్రదాయిక ప్రదర్శనతో ముచ్చటగా సాగింది.

చిన్నతనంలోనే రంగ ప్రవేశంతో అపూర్వ రసవద్ఘట్టాలను హావభావాలతో కుమారి ఊర్మిళ ప్రదర్శించడం గురువు శ్రీ దండాయుధపాణి బోధకత్వానికి ఒక నిదర్శనం. ★

వని ఎందుకు మోసం చేశారు?'' అని ప్రశ్నించింది శాంత.

''కట్నం డబ్బు కోసం, మూడు వేల రూపాయల డబ్బు కోసం అత్తగారూ, మామగారూ నన్ను బ్రతికి ఉండగానే చంపి, వారిని మోసగించారు. నాకు అమ్మ ఒక్కర్తే ఉండేది. ఒక చిన్న ఇల్లు, రెండెకరాల పొలంతో, మిషన్‌పై బట్టలు కుట్టి సంపాదించిన డబ్బుతో సంసారాన్ని ఎలాగో లాక్కొచ్చేది. అలాగే కష్టపడి నన్ను ఎస్. ఎస్. ఎల్. సి. వరకు చదివించింది. స్కూల్‌కి ఫస్టుగా పాస్ అయాను. కాని, స్తోమతు లేక పెళ్ళి ప్రయత్నాలు చేసి, ఆఖరికి ఈ సంబంధం కుదిర్చింది. ఇల్లు, పొలం అమ్మివేసి పెళ్ళికి అన్నీ సిద్ధం చేసింది. నా

సంచలన రచయిత్రి రంగనాయకమ్మ సమాధానాలు, 'బలిపీఠం', 'రామాయణ విషవృక్షం' వంటి రచనలతో తెలుగు నాట సంచలనం కలిగించిన మీ అభిమాన రచయిత్రి రంగనాయకమ్మ పాఠకుల సందేహాలకు సమాధానాలు వారం వారం ప్రజాతంత్రలో

మహాకవి శ్రీ శ్రీ ఆత్మకథ 'అనంతం'. ఒకనాడు 'మహాప్రస్థానం' రాసినా, నేడు సినిమా పాటలు రాసినా వాడిపోని కలంతో తెలుగు భాషకు నిత్యాలంకారం చేస్తున్న మహాకవి శ్రీ శ్రీ అరవైయేళ్ళ వెలుగు నీడల ఆత్మ చరితాత్మక రచన 'అనంతం' ప్రతి వారం ప్రజా తంత్రలో.

మీ అభిరుచులకు అక్షర రూపం ప్రజాతంత్ర.

**అభిరుచిగల పాఠకులకు**
**అత్యుత్తమ పత్రిక**
**ప్రజాతంత్ర**
**ప్రజా తంత్ర పఠనం**
**మీ ప్రత్యేక లక్షణం**

నాంపల్లి స్టేషన్ రోడ్,
హైదరాబాద్-500 001
ఫోన్: 51555

**అన్నయ్య అంటాడు- సాథే మాల్టెక్స్ చాలా రుచిగలవి అని వాటిలో మాల్ట్ ఉందిగనుక!**

రుచిగా ఉండే పసందైన మాల్టెక్స్ బిస్కట్లు జీర్ణానికి తేలిక. ఎన్ని తిన్నా ఇంకా మరీ మరీ తినాలని పిస్తాయి. వానిలో మాల్ట్ వలన.

కానుక ఇవ్వటానికి ఆకర్షణీయమైన పాకెట్ లేక ఇంటి కొరకు విడిగా దొరుకుతాయి!

ఐ.ఎస్.ఐ. సీలుతో మాల్టెక్స్ బిస్కట్లు నాణ్యత ధృవపరుపబడిన బిస్కట్లు.




సాథే బిస్కట్లు

heros' SBC.57 TEL

తరువాత అమ్మ గతేమిటి అని నే నెంత బాధపడి వారించినా వినలేదు. కాని, విధి చేతిలో అమ్మ దారుణంగా ఓడి పోయింది. తెల్లవారితే పెళ్ళి అనగా కట్నం డబ్బు దొంగ లెత్తుకు పోయారు. మా మేనమామ ఆ కట్నం డబ్బు తాను ఒక ఆరు నెలలలో చెల్లిస్తానని మగ పెళ్ళి వారితో చెప్పి బ్రతిమాలి ఒప్పించాడు. పెళ్ళి నిర్విఘ్నంగా జరిగిపోయింది. నన్ను అత్త వారి ఇంటికి తీసుకుని వెళ్ళిపోయారు. వ్యాపారంలో నష్టం రావడం వలన మామయ్య కట్నం డబ్బు ఏడాదైనా ఇవ్వలేక పోయారు. అందువలన అత్తగారూ, మామగారూ నన్ను సాధించడం మొదలు పెట్టారు. కాని, ఆయన మాత్రం నన్ను ప్రేమగానే చూసేవారు. పెళ్ళయిన ఏడాదికే మా అనురాగాల పంటగా సురేష్ పుట్టాడు. అలా మరో ఏడాది గడిచింది. వారు ఏదో ట్రెయినింగు కోసం ఒక నెల్లాళ్ళు కలకత్తా వెళ్ళారు. పెళ్ళయిన రెండేళ్ళలో మా అమ్మదగ్గరికి ఎప్పుడూ అత్తగారూ, మామగారూ వెళ్ళనివ్వలేదు. కాని, అప్పుడు అమ్మకి సీరియస్‌గా ఉందని టెలిగ్రామ్ వచ్చింది. ఇంక నిగ్రహించుకో లేక అత్తగారిని అమ్మని చూసి వస్తానని అడిగాను. అప్పుడు అత్తగారూ, మామగారూ ఎంతో ప్రేమ చూపించి వెళ్ళి రమ్మన్నారు. కాని, బాబుని వాళ్ళ దగ్గరే ఉంచుకుంటా మన్నారు. సరే అని నేను అమ్మదగ్గరకు వెళ్ళాను. బాబుని వదిలి వెళ్ళడం ఇష్టం లేకపోయినా, మనసు కీడు శంకిస్తున్నా చివరి క్షణాలలో ఉన్న అమ్మ కోసం, నా కోసం ఎదురు చూస్తున్న అమ్మకి సంతృప్తి నివ్వడం కోసం వెళ్ళకుండా ఉండలేక పోయాను. అక్కడికి వెళ్ళేసరికి అమ్మ ఆఖరి చూపు నాకు దక్కించి వెళ్ళి పోయింది. అత్తగారికి ఉత్తరం వ్రాసి, కర్మ కాండలన్నీ ముగిసి పన్నెండో రోజు నేను వెళ్ళేసరికి అత్త వారి ఇంటికి తాళం వేసి ఉంది. పక్క ఇంట్లో వాకబు చేస్తే ట్రాన్స్‌ఫరయి వెళ్ళి పోయారన్నారు. వారి ఆఫీసులో కనుక్కుంటే ట్రెయినింగు ఇచ్చిన వాళ్ళే ఎక్కడో పోస్ట్ చేశారన్నారు. ఎందరిని కనుక్కున్నా సరి అయిన సమాచారం ఎవరూ చెప్ప లేదు. అందరూ కలిసి నన్ను మోసగించారనుకుంటాను. ఆఖరికి మామయ్య పంచ చేరాను. ఆయన అభిమానంతో ఆశ్రయ మిచ్చారు. నా అదృష్టవశాత్తూ ఆయనకి వ్యాపారంలో లాభాలు రావడం ప్రారంభించాయి. అందువలన ఆయన నన్ను కాలేజీలో చేర్పించారు. మంచి మార్కులతో పరీక్షలు పాస్ అవడం వలన ఆఖరికి నన్ను మెడిసిన్‌లో చేర్పించారు. ఎమ్. బి. పూర్తయాక ఉద్యోగం చేస్తూ గైనిక్ ఎమ్. డి. కూడా అయ్యాను. ఆఖరికి మామయ్య ప్రోత్సాహంతో అత్తయ్య పేరిట ఈ నర్సింగ్ హోమ్ ప్రారంభించాను. ఇదీ కథ'' అని ముగించింది సుశీల.

సుశీల కృషిని, విజ్ఞానాన్ని వెక్కిరిస్తూ శాంత పరిస్థితి మరీ దిగజారి పోయింది. జ్వరం ఎక్కువ అయింది. ఫిట్స్‌కూడా రావడం ప్రారంభించాయి. ఆఖరికి ఇంకొక ప్రఖ్యాత గైనకాలజిస్టు సహాయంతో ఆపరేషన్ చేసి మగ బిడ్డని బయటికి తీయగలిగింది సుశీల. కాని, శాంతని దక్కించుకోలేకపోయింది. ఆపరేషన్ టేబిల్ మీదే, ఆ మత్తులోనే తుది శ్వాస తీసుకుంది శాంత, చివరికి కన్న బిడ్డని కళ్ళారా ఒక్కసారైనా చూడకుండానే.

ఈ సంగతి గుర్తించేసరికి అంతులేని భయ, దుఃఖాలతో నిశ్చేష్టురాలయింది సుశీల. చేతిలోని పసిబిడ్డ ఆమె హృదయం లాగే కేరు కేరు మని ఏడుస్తున్నాడు.

'భగవాన్! నా మీద ఇంత కక్ష ఎందుకయ్యా నీకు! నా ప్రాణాలను తీసుకుంటే ఇంతకంటే ఎక్కువగా సంతోషించే దానిని నేను. కావాలనే శాంతని చంపి అడ్డు తొలగించుకున్నావని సంఘం, వారూ, ఆఖరికి నా కన్న బిడ్డకూడా అనుకుంటారు. నా నిర్దోషిత్వాన్ని వారు నమ్ముతారా? ఇన్నేళ్ళకి మళ్ళీ వారిని, బాబుని చూసే అదృష్టం లభించిందని ఆనందంతో పొంగిపోతున్న నా హృదయంలో ఇంత దురదృష్టాన్ని, విషాదాన్ని కుమ్మరించా వేమయ్యా? వారి ముఖం, నా బాబు ముఖం నే నెలా చూడను, భగవాన్! మృత్యు వొకటే నాకు శాంతి నిచ్చేది. కాని. . . కాని, శాంతకిచ్చిన మాట కోసం, శాంత బాబుని పెంచి పెద్ద చేయడం కోసం నేను బ్రతకాలి. తప్పదు. వారూ, బాబూ నన్ను ద్వేషిస్తే ద్వేషించనీ. ఈ జీవితానికి ఇంక సుఖ శాంతులు లేవు' అని పిచ్చిగా రోదిస్తూ శిలా విగ్రహంలా థియేటర్‌లో నిలిచి పోయింది సుశీల.

"డాక్టర్! శాంత భర్త ఇప్పుడే వచ్చారు. ఆయనా, మీ బాబూ శాంత మరణవార్త విని రోదిస్తున్నారు బయట'' అంది నర్సు ఒకామె లోనికి వచ్చి.

గుండె రాయి చేసుకుని, కళ్ళ వెంట ధారాపాతంగా కన్నీరు కురుస్తుండగా భర్తని, బాబుని సూటిగా చూసే ధైర్యం లేక తల వంచుకుని, చేతుల్లో పసిబిడ్డతో థియేటర్ బయటికి వచ్చింది సుశీల.

"నువ్వా!'' అని సుశీలను చూడగానే అవాక్కయి పోయిన కాంతారావు, వెంటనే తేరుకుని, "దుర్మార్గురాలా! నీవు కావాలనే శాంతని చంపి ఉంటావు. నా శాంత నీ కొడుకుని పువ్వుల్లో పెట్టి పెంచింది. కాని, నీవు ఆమె ప్రాణాలనే బలి తీసుకున్నావు. ఇది నీ వృత్తికే ద్రోహం. ఇన్నాళ్ళు నీ కన్యాయం జరిగిందని అనవసరంగా పశ్చాత్తాప పడ్డాను. కాని, నీ వింత రాక్షసి వనుకోలేదు. ఛీ. . .ఛీ! నా బిడ్డని ఇచ్చేయి. నీ ముఖం చూస్తేనే మహా పాపం'' అని నానా దుర్భాషలాడుతూ చేతుల్లో బిడ్డని లాక్కొన్నట్లే తీసుకుని, సురేష్ ఎంత నచ్చ చెప్పాలని ప్రయత్నిస్తున్నా వినకుండా అత నొకచేత్తో పుచ్చుకొని లాక్కొని వెళ్ళిపోయాడు కాంతారావు. భర్త దూషణలతో స్పృహ తప్పి పోయిన సుశీలని నర్సులు పరిచర్యలు చేసి ఆమె ఇంటికి చేర్చా రెలాగో.

రాత్రి పన్నెండు గంట లవుతూండగా బెల్ మోగ నారంభించింది. తలుపు తీసిన సుశీలకి ఎదురుగా చేతుల్లో పసిబిడ్డతో భర్త, పక్కను సురేష్ కనిపించారు. కలో, నిజమో అర్థం కాని స్థితిలో భర్త పాదాల దగ్గర వాలి పోయింది సుశీల.

"లే, సుశీలా! లే. నీవే నన్ను క్షమించాలి. శాంతను కోల్పోయిన దుఃఖంలో, ఆవేశంతో అన్యాయంగా నిన్ను దూషించాను. సురేష్‌కూడా ఎంత నచ్చ చెప్పబోయినా వినిపించుకో లేదు. కన్నతల్లివని నిన్ను సమర్థిస్తున్నా డనుకున్నాను. కాని, శాంతని బూడిద చేశాక ఇంటికి వెళ్ళాక, శాంత నగలు పెడదామని హాస్పిటల్ నుండి తెచ్చిన శాంత సూట్‌కేసు తెరిస్తే శాంత దస్తూరిలో నా పేరుతో ఈ ఉత్తరం కనిపించి, నా కళ్ళు తెరిపించింది. నన్ను క్షమించినా, క్షమించకపోయినా ఈ పిల్లలిద్దర్నీ నీ సంరక్షణలోనే శాంత ఆత్మశాంతి కోసం ఉండనీయి. ఇదుగో ఉత్తరం'' అని చేతుల్లో బిడ్డని, ఉత్తరాన్ని అందించాడు కాంతారావు. చటుక్కున లేచి, మహాప్రసాదంలా అందుకుని, పాపని లాలిస్తూనే, ఆ ఉత్తరాన్ని ఆత్రతగా గబగబా చదివింది సుశీల.

" పూజ్యులైన శ్రీవారికి,

అనేక హృదయ పూర్వక నమస్సులు. తుది శ్వాస తీసుకునే లోగా మిమ్మల్ని చివరి సారిగా చూసే భాగ్యం నాకు లేదేమో అనిపిస్తుంది. ఇక్కడ డాక్టర్ సుశీల—మీ మొదటి భార్య—మీరు గుర్తించే ఉంటారు. ఆమె నన్ను స్వంత అక్క కంటె ఎక్కువ ప్రేమాభిమానాలతో, శ్రద్ధగా ట్రీట్ చేస్తున్నది. కాని, నాకు బ్రతుకుతాననే ఆశ లేదు. అందువలన నా జీవితం ముగిసిపోతే ఆమెని మీరు అపార్థం చేసుకోరాదని నా ప్రార్థన. ఇక్కడకు వచ్చేసరికే నా ఆరోగ్యం పూర్తిగా క్షీణించింది. నా పట్టుదల మీదే ఆమె నాకు వైద్యం చేస్తుంది. మీరు అపార్థం చేసుకుంటారన్న భయంతో ఇంకెవరైనా పెద్ద డాక్టరుకు చూపుతానంది. కాని, నేనే తిరస్కరించి ఆమెనే నాకు వైద్యం చేయాలని పట్టుపట్టాను. ఆమె ఎవ్వరికీ ద్రోహం చెయ్యదు; చెయ్యలేదు. ముఖ్యంగా ఆమె బిడ్డని పెంచిన నాకు అసలే ద్రోహం చేయదు. వైద్య వృత్తిలో కూడా ఆమె మంచి పేరు ప్రతిష్ఠలున్న వ్యక్తి. రోగుల దృష్టిలో ఆమె దేవత. కాని, ఆ దేవత భర్త అనురాగానికి నోచుకోనని పరితప్త హృదయిని. నేను చనిపోతే నా బిడ్డలు ఆమె చేతులలోనే పెరగాలని నా చివరి కోరిక. అంతేకాదు, ఆ బాధాపరితప్త హృదయినికి మీరు మీ ప్రేమానురాగాలతో శాంతిని, సంతోషాన్ని ఇస్తేనే నా ఆత్మకు శాంతి, సంతృప్తి లభిస్తాయి. మీ ఇద్దరిదీ విడదీయలేని పవిత్రానుబంధం. మధ్యలో వచ్చిన నేను మధ్యలోనే వెళ్ళి పోతున్నాను. తుదిసారిగా మీ పాద పద్మాలకు నమస్కరిస్తూ . . .

జన్మ జన్మలకూ మీకు...

—శాంత.''

"శాంత దేవతండి. అందుకనే మళ్ళా మీరు నా దగ్గరకు వచ్చారు. మీరే నన్ను క్షమించి, ఆదరిస్తే అదే నాకు అనంత సౌభాగ్యం. శాంత బిడ్డని నేనే కన్నతల్లినై పెంచుతానండి. కాని, మీరు నాకు దూరం కాకండి. ఈ జన్మలో మరి మీరు కనిపించరేమో అనుకున్నాను. కాని, శాంత దయ వలన, శాంత అన్నట్టు మనది వీడని బంధం అవడం వలన మళ్ళా మనం కలిశాము. మరి మీరూ, బాబు సురేష్ నాకు దూరం కాకండి'' అంది బ్రతిమాలుతూ సుశీల.

సురేష్‌ని, పసిబిడ్డ నెత్తుకున్న సుశీలను చెరో చేత్తో దగ్గరకు తీసుకుంటూ, "నిజమే, సుశీలా, మనది వీడని బంధమే'' అని సుశీలతో వీనులవిందుగా పలికాడు కాంతారావు. ★

---

**చెప్పిన వేళకు రాని వ్యక్తి, కాలం యొక్క విలువ తెలియని వాడు పెద నీతిమంతుడని, మేధావంతుడని చెప్పినా నమ్మకండి.**

— ఎమర్సన్